విద్యుత్ సరఫరాకు అంతరాయం

వార్తాలోకం సెప్టెంబర్ 24 డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్

ప్రకాశం జిల్లా, బేస్తవారిపేట మండలంలోని మోక్షగుండం 33 / 11 కె.వి సబ్ స్టేషన్ పరిధిలోని మోక్షగుండం, పెంచికలపాడు, పందిళ్ళ పల్లె, పూసలపాడు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు బేస్తవారిపేట ఏఈ ఎస్ఎస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు ఈ అంతరాయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించ వలసిందిగా కోరారు

ఎస్టిపిపి లో మాస్ హౌస్ కీపింగ్ (సామూహిక పరిసరాల పరిశుభ్రత) ,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24:

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో స్వచ్ఛత హి సేవ-2025 కార్యక్రమంలో భాగంగా ప్లాంటు పరిసరాలలో మాస్ హౌస్ కీపింగ్ (సామూహిక పరిసరాల పరిశుభ్రత) బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఈడి ఎస్టిపిపి శ్రీ సిహెచ్. చిరంజీవి , ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఈడి ఎస్టిపిపి శ్రీ సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ రంగ కార్యాలయాలలోపరిసరాలనుపరిశభ్రంగాఉంచుకోవడానికి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలియజేసారు. దీనిలో భాగంగా ఈ రోజు స్వచ్ఛత హి సేవ-2025 ప్లాంట్ యొక్క సర్వీస్ బిల్డింగ్ పరిసరాలలో సామూహిక పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఏ దేశంలోనైనా పరిశుభ్రత కనిపిస్తుందంటే దానికి కారణం ఆ దేశ ప్రజలు దాన్ని పరిశుభ్రంగాఉంచడమేననిఈసందర్భంగా కొనియాడారు. అనంతరం జిఎం, ఎస్టిపిపి శ్రీ కే శ్రీనివాసులు మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ-2025 ముఖ్య ఉద్దేశం మన ప్రభుత్వ ఆఫీసులలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా ఈ స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. మనం పరిశుభ్రంగా ఉంటూ పరిసరాలనుపరిశుభ్రంగాఉంచడమే కాకుండా ఇతరులను అపరిశుభ్రత చేయకుండా చూడాలన్నారు. అలాగే వారానికి 2 గంటలు మరియు సంవత్సరంలో 100 గంటలు పరిశుభ్రతకు కేటాయిస్తే స్వచ్ఛ తెలంగాణ ద్వారా స్వచ్ఛభారత్ సాధ్యమవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఈడి శ్రీ సిహెచ్ చిరంజీవి , జిఎం ఎస్టిపిపి శ్రీ కె శ్రీనివాసులు , జిఎం (పిసిఎస్ మరియు ఓ అండ్ ఎం) శ్రీ ఎం నరసింహ రావు , ఏజీఎం (ఈ & ఎం) శ్రీ మదన్మోహన్ , డీజీఎం(పర్సనల్) శ్రీ డి కిరణ్ బాబు , డీజీఎం శ్రీ వేణుగోపాల్ , డీజీఎం(సి & ఐ) శ్రీ కే శివప్రసాద్ , డీజీఎం(ఆపరేషన్స్) శ్రీ సంతోష్ కుమార్ , డీజీఎం శ్రీ వీర బ్రంహం . డీజీఎం(ఎన్విరాన్మెంట్) శ్రీ వాసుదేవ మూర్తి , పిఎంపిఎల్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్ , సేఫ్టీ ఆఫీసర్ శ్రీ పులి సురేష్ పాల్గొన్నారు

రోడ్ కు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24 :

గంగారం.ప్రధాన రహదారికి ఇరువైపుల మొలిచిన పిచ్చి మొక్కలు వర్షాకాలంలో గుబురుగా పెరిగి రోడ్డును కప్పేస్తూ ఎదురుగా వస్తున్న వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనపడకుండా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గత కొన్ని రోజుల క్రితం ఒకటి.రెండు ప్రమాదాలు జరిగాయి.గణేష్ అనే యువకుడు దుర్మరణం చెందాడు. అంతేకాకుండా అత్యవసర సమయంలో ముందు వాహనాన్ని ఓవర్టేకు చేయాలంటే వారికి గగనమే అవుతుందని సమాచారాన్ని తెలుసుకున్న మంత్రి సీతక్క వెంటనే స్థానిక నాయకులకు సమాచారం అందించగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు.శ్రీ కోదండ రామాలయ చైర్మన్ సైపా సురేష్. గంగారం స్థానికులు ఓం సతీష్ ట్రేడర్ మాలే రాజేష్. మాజీ ఎంపీపి జగ్గారావు సరోజన స్థానిక ఎస్సై రవికుమార్ ఆధ్వర్యం లో రోడ్ కు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఇన్నీ రోజులు ఈ రోడ్డుపై వెళ్ళాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లేవారమని పిచ్చి మొక్కలు తొలగించడంతో మా ప్రయాణం నిర్భయంగా సాఫీగా సాగుతుంది అని మంత్రి సీతక్క కు దగ్గరుండి తొలగించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా జనసముద్రం న్యూస్ (సెప్టెంబర్.24)

ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

ఈ సంబరాల్లో కమిషనర్ రాజేష్ మేనేజర్ మున్సిపల్ సిబ్బంది,ఆర్పిలు,బిపిలు,అనుబంధ గ్రామాల మున్సిపల్ సిబ్బంది పాల్గొని బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.

మెట్టు బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.24)జనసముద్రం న్యూస్:

బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామంలో శ్రీ దుర్గా దేవి 17వ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం రోజున శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి అవతారంలో శ్రీ దుర్గాదేవి దర్శనమిచ్చారు.అనంతరం బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టోన్స్ అండ్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎర్రబోతు కృష్ణ,నాయకులు ఆముదాల శ్రీధర్ గౌడ్,బండారు నరసింహ స్వామి గౌడ్,కడారి వెంకటేష్,కొలిచెలిమ బాలరాజు,వంగూరి బాలరాజు యాదవ్,కొలిచెలిమ అనిల్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి

జనసముద్రం న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:

అశ్వారావుపేట నియోజకవర్గం పరిధిలో అశ్వారావుపేట డివిజన్లో కొత్తగా ఏర్పాటు అయిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ - ఆత్మ కమిటీ రైతు సంక్షేమానికి ముఖ్యమైన ఘట్టంగా రైతు సలహా కమిటీ చైర్మన్ మరియు 24 మంది సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం, 966 ఇల్లు లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ, అలాగే కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద 19 లబ్ధిదారులకు 19, 02,204 చెక్కుల పంపిణీ కార్యక్రమం అశ్వారావుపేట మండలం.శ్రీ శ్రీకళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటిశ్రీనివాస్రెడ్డి.అశ్వారావుపేటశాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్మరియుఇతరఅధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రరావు మరియు 24 సభ్యులు నియామక పత్రాలుఅందచేసి.అనంతరంప్రమాణస్వీకారంచేశారు.ఈసందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.ఆత్మ కమిటీ చైర్మన్ పదవికి నియామకం ఒక పెద్దాయనకు న్యాయం చేయడం. రైతుల సంక్షేమం పేదవర్గాల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ రోజున ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి పేదవాడికి నిజమవ్వాలని.రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడికి ఇల్లు.ఆర్థిక మద్దతు, భరోసా మరియు భద్రత అందించడం ప్రధాన లక్ష్యం అనిమంత్రి స్పష్టంగా చేశారు..

రాష్ట్రంలో ఇప్పటికే ఇళ్ల నిర్మాణం.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు. ఉచిత ప్రయాణం200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు.500 కే గ్యాస్.గత ప్రభత్వం ఇవ్వని రేషన్ కార్డులను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన త్వరత సుమారు 11 లక్షల మందికి నూతన రేషన్ కార్డులు. సుమారు 7 లక్షల మంది పాత రేషన్ కార్డులలో పేర్ల నమోదు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు.ఈ విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలువిజయవంతంగాఅమలుఅయ్యాయని. ప్రతి పేదవాడికి హక్కులు, వసతులు సులభంగా అందించబడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ఎటువంటి ఆర్భాటాలకు పోవటం ఏది చేయగలము ఏది చేయలేముఅని అంచనాతో ప్రతి వర్గానికి చెబుతూ పేదవాడి గౌరవానికి భంగం కలగకుండాఉండేవిధంగాపేదవాడు ఆత్మగౌరవంతో బతికే విధంగా పేదవాడికి పూర్తి మద్దతుగా ఈ ప్రభుత్వం నిలబడుతుందని.మంత్రి స్పష్టం చేశారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి పేదవారికి మంచి చేసే కార్యక్రమాన్ని ఈనాడు ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఇల్లు అనేది పేదవారి ఆత్మగౌరమని వారి భరోసా భద్రత కల్పించే విధంగా ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవారికి అందిస్తున్నామని తెలిపారు.రాబోయే మూడు సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం. నుండి ఫౌండేషన్ గృహప్రవేశాల వరకు విడతల వారీగా లబ్ధిదారునికి ఖాతాలో నేరుగా ప్రతి సోమవారం. నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు . పేదవారుఎక్కడాతలదించుకోకూడదనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల పేదవారి అభివృద్ధి కోసం సంక్షేమపథకాలుఅమలుచేయడంజరుగుతుందన్నారు.అశ్వారావుపేటశాసనసభ్యులు.జారేఆదినారాయణ మాట్లాడుతూ,ఆత్మ కమిటీ చైర్మన్ నియామకం రాష్ట్రంలోనే మొదటిసారిగా అశ్వారావుపేట నియోజకవర్గంలో నిర్వహించబడుతున్నందుకు సంతోషంగా ఉందని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నాయకత్వంలో పేదవర్గాల సంక్షేమానికి అవకాశం సృష్టించడం గొప్ప కార్యక్రమం అని అన్నారు. అదేవిధంగా కల్యాణ లక్ష్మి పథకానికి సంబంధించిన చెక్కుల పంపిణీ ద్వారా పేదవర్గాలకు నేరుగా లబ్ధి చేరడం ముఖ్యమని, ఈ అవకాశాలు రైతుల జీవితాలనుసుస్థిరంగామార్చతాయని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ,ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, ఇళ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, ఆత్మ కమిటీ సభ్యులు పంటల, వ్యవసాయ. చేపల పెంపకం మరియు ఇతర సబ్సిడీ స్కీమ్స్ లో నేరుగా లబ్ధి పొందే విధంగా జిల్లా యంత్రాంగం మద్దతు ఇస్తుందని తెలిపారు. అలాగే.రాష్ట్రంలో కొత్త వ్యాపార.ఉపాధి అవకాశాలు. రైతుల సమస్యల పరిష్కారం. సబ్సిడీ స్కీమ్స్ లో పారదర్శకత. ఇళ్ల నిర్మాణ పథకాల్లో సక్రమ పేమెంట్లు. ఫోన్లు లాగిన్ లో పెండింగ్ వివరాలు పూర్తిగా క్లియర్ చేయడం మొదలైన అంశాలు పేదవర్గాల సంక్షేమానికి ప్రధాన మార్గదర్శకమని. కలెక్టర్ తెలిపారు.అనంతరం మంత్రి చేతుల మీదగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు షాదీ ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవోమధు,గ్రంథాలయ చైర్మన్ వీరబాబు.హౌసింగ్ పిడి రవీంద్రనాథ్.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు,అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు. పార్టీ నాయకులు జూపల్లి ప్రమోద్. కానూరి మోహన్ రావు. చిన్నంశెట్టి సత్యనారాయణ. ఆంద్రు రమేష్. సుంకవల్లి శంకర్ బాబు.మిండా హరిబాబు. వేదాంతపురం గ్రామ శాఖ అధ్యక్షులు కూనా చిన్నారావు.ఫణి. బాబి. కాసాని పద్మశాకర్. కోడూరి శ్రీనివాసరావు. నార్లపాటి అశోక్. ఆత్మ కమిటీ డైరెక్టర్లు, రైతులు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు. కార్యకర్తలు అభిమానులు.తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సెక్రటరీ -(సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ) ఎస్. వెంకటాచారి పర్యటన

జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 24

మంచిర్యాల జిల్లా : జైపూర్

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉన్న విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగుల పిల్లల విద్య కోసమై సింగరేణి ఆధ్వర్యంలో సిబిఎస్ఈ పాఠశాల ఏర్పాటుకుసింగరేణియాజమాన్యంచర్యలుచేపట్టింది. దానిలో భాగంగా తేది 24.09.2025 రోజున శ్రీ ఎస్. వెంకటాచారి -సెక్రటరీ (సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ) ఎస్టిపిపి లో పర్యటించి నూతన పాఠశాలను నిర్మించే ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు.

రాబోయే విద్యా సంవత్సరం(2026-27) నుండి తాత్కాలిక భవనంలో పాఠశాలను ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వారు తాత్కాలిక భవనాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో విద్యా శాఖా అధికారులు వచ్చి తాత్కాలిక భవనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ తాత్కాలిక భవనానికి త్వరితగతిన చేపట్టాల్సిన మరమ్మత్తులను జరిపించాలని అధికారులను ఆదేశించారు. అలాగే చుట్టూ ప్రహరి నిర్మించాలని, పాఠశాలపరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వచ్చే నెలలో తానూ మళ్ళి వచ్చి తనిఖి చేస్తానని, ఆ లోపు అన్ని రకాల పనులు పూర్తి చేయాలనీ, అన్ని రకాలఅనుమతులుతీసుకోనిసిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈడి శ్రీ సిహెచ్ చిరంజీవి , జిఎం ఎస్టిపిపి శ్రీ కె శ్రీనివాసులు , జిఎం (పిసిఎస్ మరియు ఓ అండ్ ఎం) శ్రీ ఎం నరసింహ రావు , ఏజీఎం ఫైనాన్స్ శ్రీ మురళీధర్ , ఏజీఎం (ఈ & ఎం) శ్రీ మదన్మోహన్ , డీజీఎం(పర్సనల్) శ్రీ డి కిరణ్ బాబు , ఎస్ఈ(సివిల్) శ్రీ బివిఎస్ఎన్ పాత్రుడు,ఎస్ఈ(ఎలక్ట్రికల్)శ్రీ కే ప్రసాద్ , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రీ ఠాకూర్ మోహన్ సింగ్ , పాల్గొన్నారు.

చట్టం ముందు ఎవరైనా సమానమే తప్పు చేస్తే శిక్ష తప్పదు ఎస్ ఐ రమాదేవి

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్24 :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోని సీతంపేట బంజరా గ్రామానికి చెందినటువంటి బాదావత్ మాన్య కోమటపల్లి గ్రామానికి చెందిన భూక్యా సురేష్ అను ఇద్దరు వ్యక్తులు Cr. No: 96/2021 సుజాతనగర్ పోలీస్ స్టేషన్ కేసులో భాగంగా ముద్దాయిలు అయినటువంటి వీరు ఇరువురు కూడా కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతుండడంతో కొత్తగూడెం సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ కోర్టు వారు జారీ చేసినటువంటి నాన్ బెయిలబుల్ వారెంట్ పై సుజాతనగర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏమ్ రమాదేవి అట్టి ఇద్దరు ముద్దాయిలను అదుపులో తీసుకొని కోర్టు ముందు హాజరు పరిచి జుడిషియల్ రిమాండ్ నిమిత్తం భద్రాచలం సబ్ జైలుకు పంపరైనది ఈ విషయంపై స్థానిక ఎస్ ఐ మాట్లాడుతూ సుజాతనగర్ మండల ప్రజలు ముఖ్యంగా తీసుకోవలసిన విషయం కోర్టు వాయిదాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని లేనియెడల పైన తెలిపిన ముద్దాయిల వలె అరెస్టు వారెంట్ పై జైలుకు తరలించడం జరుగుతుంది అని చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని ఈ సందర్భంగా తెలిపారు